


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com


4PM
www.suryaa.com
మంగళవారం
07-01-2025
పేజీలు: 02





## హైకోర్టు తీర్పు.. దూకుడు పెంచిన ఏసీబీ

కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కోర్టు కొట్టేయడంతో ఏసీబీ దూకుడు పెంచింది. ఫార్ములా-ఈ రేసు కేసుకు సంబంధించి పలు చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్, విజయవాడలోనూ గ్రీన్ కో, ఏస్ జెన్‌నెక్ట్స్ ఆఫీసుల్లో రికార్డులు పరిశీలిస్తోంది. కోర్టు తీర్పు నేపథ్యంలో నేడు విచారణకు హాజరు కాలేనని కేటీఆర్ తెలపగా ఏసీబీ అనుమతి ఇచ్చింది. విచారణకు ఎప్పుడు రావాలో ఇవాళ క్లారిటీ ఇవ్వనుంది.



## ప్రపంచాన్ని వణికించిన వైరస్‌లు ఇవే!

కరోనాను మరవకముందే hMP వైరస్ భారత్‌ను తాకి కలవరపెడుతోంది. దీన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. అయితే, కరోనాకు ముందే వివిధ కాలాల్లో ప్రపంచాన్ని కొన్ని వైరస్‌లు వణికించగా, కొన్ని ఇప్పటికీ ప్రాణాలు తీస్తున్నాయి.

1. రోటా వైరస్, 2. స్మాల్ పాక్స్, 3. మీజిల్స్(తట్టు), 4. డెంగ్యూ, 5. ఎల్లో ఫీవర్, 6. ఫ్లూ, 7. రేబిస్, 8. హెపటైటిస్-బీ&సీ, 9. ఎబోలా, 10. హెచ్ఐవీ.

## దేశంలో మరో 2 hMPV కేసులు

hMP వైరస్ దేశంలో నెమ్మదిగా విస్తరిస్తోంది. నిన్నటి వరకు దేశ వ్యాప్తంగా 6 పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఇవాళ మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఇద్దరు చిన్నారులు వైరస్ బారిన పడ్డారు. పాజిటివ్ వచ్చిన 7, 13 ఏళ్ల చిన్నారులు దగ్గు, జ్వరంతో బాధపడుతున్నట్లు అధికారులు తెలిపారు. నిన్న చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, కోల్‌కతాలో కేసులు నమోదైన విషయం తెలిసిందే.



# టిబెట్‌లో భారీ భూకంపం..

# 53కు చేరిన మృతుల సంఖ్య

మంగళవారం ఉదయం నేపాల్-టిబెట్ దేశాల సరిహద్దులను భారీ భూకంపం వణికించింది. హిమాలయ దేశాల్లో 7.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా ఇప్పటివరకు టిబెట్‌లో 53 మంది మరణించినట్టు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. 63 మంది గాయాలపాలైనట్టు తెలిపింది. మృతుల సంఖ్య, గాయపడిన వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని అంచనా వేసింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో మంగళవారం ఉదయం 6:35 గంటలకు ఈ భారీ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్ ప్రాంతంలో పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంప కేంద్రమైన టిబెట్‌లో భూకంపం ధాటికి పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భారీ భూకంపం తర్వాత టిబెట్‌లో మరో రెండు సార్లు ప్రకంపనలు వచ్చాయి. వాటి తీవ్రత 4.7, 4.9గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం టిబెట్‌లో సహాయ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శిథిలాల కింద చాలా మంది ప్రజలు చిక్కుకుపోయారు. వారిని వెలికితీసేందుకు యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఈ భూకంపం ప్రభావం భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా పడింది. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో కూడా స్వల్ప ప్రకంపనలు చోటు చేసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. బీహార్‌లోని కొన్ని ప్రాంతాల ప్రజలు ప్రకంపనల కారణంగా ఇళ్ల నుంచి బయటకు పరిగెత్తారు. అయితే ఎక్కడా నష్టం వాటిల్లలేదు. హిమాలయ ప్రాంతాలైన నేపాల్, టిబెట్‌లలో తరచుగా భూకంపాలు సంభవిస్తాయి. 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం కారణంగా ఏకంగా 9 వేల మంది మరణించారు.




## అమెరికాలో తొలి బర్డ్‌ఫ్లూ మరణం

యూఎస్‌లో బర్డ్‌ఫ్లూ కారణంగా తొలిసారి ఓ మనిషి చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. లూసియానాలో 65 ఏళ్ల వృద్ధుడు అడవి పక్షుల కారణంగా H5ఎన్1 వైరస్ సోకి ఆస్పత్రిలో చేరాడని, చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. యూఎస్‌లో ఇప్పటి వరకు 66 మందికి బర్డ్‌ఫ్లూ సోకింది. అయితే మనుషుల నుంచి మనుషుల్లో వ్యాప్తికి ఆధారాలు లభించలేదు. గతంలో బర్డ్‌ఫ్లూ సోకి మెక్సికోలో ఓ వ్యక్తి చనిపోయాడు.

## స్పౌజ్ కేటగిరీ పెన్షన్‌పై వారిలో ఆందోళన!

పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే స్పౌజ్ కేటగిరీలో భార్యకు ఇస్తున్న పెన్షన్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భర్త చనిపోయిన భార్యకే కాకుండా భార్య చనిపోయిన భర్తకూ వర్తింపజేయాలని కోరుతున్నారు. భార్య చనిపోయి ఇప్పటి వరకు పెన్షన్ రాని భర్తల్లో ఆందోళన నెలకొందని చెబుతున్నారు. అటు, నవంబర్ 1- డిసెంబర్ 15 మధ్య 23K మంది చనిపోతే, స్పౌజ్ పెన్షన్లు 5K మందికే ఇచ్చారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.




## 'స్క్విడ్ గేమ్'లో స్టార్ హీరోలు

ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్'. ఈ కొరియన్ వెబ్‌సిరీస్ ఇప్పటికే రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హ్వాంగ్ డాగ్ హ్యూక్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్‌లో డబ్బు కోసం సగటు మనిషి ఆడే నెత్తుటి ఆటను ఆసక్తికరంగా చూపించారు. ఆటలు ఆడేందుకు వచ్చిన 456 మందిని ఒక దీవికి తీసుకువెళ్లి అక్కడ చిన్నపిల్లలు ఆడుకునే రెడ్‌లైట్, గ్రీన్‌లైట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహిస్తారు. అక్కడ వారంతా ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనే కథాంశం ఆధారంగా వచ్చిన ఈ సిరీస్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే, ఈ 'స్క్విడ్ గేమ్'లో ఇండియన్ సినీ స్టార్స్ పాల్గొంటే ఎలా ఉంటుంది..? ఈ ఆలోచనతోనే ఓ నెటిజన్ ఏఐ సాయంతో వీడియోను రూపొందించారు. స్టార్ నటులు జూనియర్ ఎన్టీఆర్, దళపతి విజయ్, రజినీకాంత్, కమల్‌హాసన్, చిరంజీవి, మోహన్‌లాల్, నాగార్జున, నాగచైతన్య, సూర్య, మహేశ్‌బాబు, ధనుష్, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్, ప్రభాస్, పవన్ కల్యాణ్, అజిత్, యష్, రామ్ చరణ్, దుల్కర్ సల్మాన్, రానా, హృతిక్ రోషణ్ తదితరులు 'స్క్విడ్ గేమ్' సిరీస్‌లోని ఆటగాళ్ల దుస్తుల్లో కనిపించారు. 'స్క్విడ్ గేమ్ ఇండియా' పేరుతో విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## నటి జెత్వాని కేసులో నిందితులకు బెయిల్

ముంబై నటి జెత్వాని కేసులో నిందితులకు హైకోర్టులో ఊరట లభించింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా అడ్వకేట్ నర్రా శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. నటి జెత్వానిని వేధింపుల కేసులో నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని, ఐదుగురు నిందితులకు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందన్నారు. విచారణలో జెత్వానిని వారు తీవ్రంగా ఇబ్బంది పెట్టారని, ఈ వ్యవహారంలో నలుగురు పోలీసు అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కేసు నమోదు కంటే ముందే ఐపీఎస్ అధికారులు ముంబై వెళ్లారని, ఇలాంటి కేసులో బెయిల్ ఎలా వచ్చిందో అర్థం కావటం లేదన్నారు. ఖచ్చితంగా ఈ బెయిల్‌ను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామన్నారు.



## సీరత్ హాట్ గ్లామర్ ట్రీట్

సీరత్ కపూర్.. మోడలింగ్ రంగం నుంచి సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. సినిమాల్లో ముందుగా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా కెరీర్ స్టార్ట్ చేసి ఆపై హీరోయిన్ గా ప్రమోషన్ పొందింది. ఆ తర్వాత తెలుగులో సరైన హిట్స్ లేక రేసులో వెనకబడింది. దీంతో వరుసగా హాట్ ఫోటో షూట్స్ తో సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. సీరత్ కపూర్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా కెరీర్ ప్రారంభించి ఆపై కథానాయిక అయింది. అంతేకాదు తొలి సినిమాతో మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. 2014లో శర్వానంద్ హీరోగా తెరకెక్కిన'రన్ రాజా రన్' మూవీతో కథానాయికగా ఇంట్రడ్యూస్ అయింది. ఈ సినిమా సక్సెస్ అయినా.. ఈ అమ్మడికి పెద్దగా బ్రేక్ లభించలేదు. ఆ తర్వాత తెలుగులో 'టైగర్', 'కొలంబస్', 'రాజు గారి గది 2', 'ఒక్క క్షణం', 'టచ్ చేసి చూడు', కృష్ణ అండ్ హీజ్ లీలా', మా వింత గాథ వినుమా' వంటి చిత్రాలతో పలకరించింది. ఈ సినిమాలేవి సీరత్ ఫేట్ ను మార్చలేకపోయాయి.అందుకే సినిమాల్లో ఛాన్సుల క్సం సీరత్ కపూర్ ఇపుడు వరుసగా హాట్ ఫోటో షూట్స్ ను నమ్ముకుంది. దీంతో పూటకో ఫోటో షూట్ తో సోషల్ మీడియాను హీట్ ఎక్కిస్తోంది.

## ఆరుగురు పిల్లల్ని భర్తకు వదిలేసి..

### బిచ్చగాడితో వెళ్లిపోయిన మహిళ

ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాకు చెందిన 36 ఏళ్ల మహిళ.. భర్తను, ఆరుగురు పిల్లల్ని వదిలేసి.. ఓ బిచ్చగాడితో వెళ్లినట్లు పోలీసు కేసు నమోదు అయ్యింది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 87 ప్రకారం.. భర్త రాజు ఫిర్యాదు చేశాడు. ఆ బిచ్చగాడిపై మహిళ అపహరణ కేసు నమోదు చేశారు. కేసు బుక్ చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. హర్దోయ్‌లోని హర్పల్‌పుర్ లో జీవిస్తున్న 45 ఏళ్ల రాజుకు.. రాజేశ్వరి అనే భార్య ఉన్నది. ఆ జంటకు ఆరుగురు పిల్లలు ఉన్నారు. అయితే నానే పండిత్ అనే బిచ్చగాడు అప్పుడు ఆ ఇంటి పరిసరాల్లో అడుక్కునేవాడు. కొన్ని సందర్భాల్లో భార్య రాజేశ్వరితో అతను మాట్లాడేవాడు అని రాజు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫోన్‌లో కూడా ఆ ఇద్దరు సంభాషించేవారన్నాడు. జనవరి 3వ తేదీన మధ్యాహ్నం 2 గంటల సమయంలో.. బట్టలు, కూరగాయలు కొనేందుకు మార్కెట్‌కు వెళ్తున్నట్లు కూతురు ఖుష్బూకు రాజేశ్వరి చెప్పి వెళ్లిందని ఫిర్యాదులో తెలిపాడు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## ఈ కోడి గుడ్డు ధర రూ.700

సాధారణంగా బ్రాయిలర్ కోడి గుడ్డు ధర రూ.6-8, నాటు కోడి గుడ్డు అయితే రూ.10-13 పలుకుతుంది. అయితే పందెం కోడి గుడ్డుకు రూ.400-700 వరకు డిమాండ్ ఉంటోంది. తూర్పు కోడి, ఎర్ర కక్కెర, తెల్ల కోడి గుడ్డు రూ.400 వరకు, తెల్ల కెక్కర, ఎర్రమైల, అబ్రాసు మైల జాతుల గుడ్డు రూ.700 వరకు పలుకుతోంది. ఈ గుడ్లను ప్రత్యేక నాటుకోళ్లతో పొదిగిస్తారు. కొత్తపట్నం, సింగరాయకొండ మండలాల్లో చాలా మందికి ఇదొక కుటీర పరిశ్రమగా మారింది.

## వెండి నగలకూ హాల్ మార్కింగ్!

బంగారం ఆభరణాల మాదిరే వెండి నగలకూ హాల్‌మార్క్ తప్పనిసరి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ ప్రతిపాదనను పరిశీలించాలని BISను కోరినట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. అమలు సాధ్యాసాధ్యాలు, వినియోగదారులు, డీలర్ల స్పందనలను తెలుసుకోవాలని కోరినట్లు చెప్పారు. అవసరమైన చర్చల తర్వాతే ప్రక్రియ మొదలుపెడతామన్నారు. అటు 3-6 నెలల్లో ఈ విధానం అమలుకు సిద్ధంగా ఉన్నట్లు BIS డైరెక్టర్ ప్రమోద్ కుమార్ చెప్పారు.

## సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలు.. వారం రోజులే గడువు

దేశవ్యాప్తంగా సైనిక్ స్కూళ్లలో 6, 9వ తరగతుల్లో ప్రవేశాలకు ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆరో క్లాస్‌కు అభ్యర్థుల వయసు మార్చి 31, 2025 నాటికి 10-12ఏళ్లు, 9వ క్లాస్‌కు 13-15ఏళ్లు ఉండాలి. హాల్ టికెట్స్ డౌన్‌లోడ్, ప్రవేశ పరీక్ష నిర్వహించే తేదీలను తర్వాత ప్రకటిస్తారు. మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో ఎగ్జామ్ ఉంటుంది. పరీక్ష విధానం, సిలబస్ కోసం <>ఇక్కడ క్లిక్<<>> చేయండి.
సైట్: https://exams.nta.ac.in/AISSEE/




### అడివిశేష్ జీ2 మిషన్‌లో జాయిన్ అయిన

## బేబిజాన్ నటి

టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోతుంది టైటిల్ రోల్ పోషించిన గూఢచారి. ఈ ఫ్రాంచైజీలో జీ2 (G2) కూడా వస్తుందని తెలిసిందే. మేజర్ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ ఇప్పటికే సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్ర టీంలోకి బేబిజాన్ నటి వామికా గబ్బి వచ్చేసింది. మిషన్‌లో భాగంగా సూట్‌లో ఉన్న అడివిశేష్, వామికా ఈఫిల్ టవర్ ముందు కనిపిస్తుండటం తాజా లుక్‌లో చూడొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన జీ2 (G2) ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. అడివి శేషను సీక్వెల్‌లో స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో చూపిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స మెంట్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్.




## తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్

తెలంగాణలో ఇంటర్మీడియట్ (2024-2025 విద్యా సంవత్సరం) పరీక్షలు త్వరలో జరగబోతున్నాయి. ఇప్పటికే ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ కూడా వచ్చేసింది. దీంతో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సన్నద్ధమవుతున్నారు. అలాగే ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజు చెల్లించేందుకు ఇప్పటికే ఓ గడువు విధించి ఇంటర్ బోర్డు. గత ఏడాది డిసెంబర్ 31 వరకు ఫీజు చెల్లించేందుకు గడువు విధించింది. బోర్డు ఇచ్చిన గడువు తేదీ ఇప్పటికే ముగిసిపోయింది. అయితే తదితర కారణాల వల్ల సకాలంలో ఫీజు కట్టని విద్యార్థులకు ఇంటర్ బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అందుకు చెల్లించే రుసుమును కూడా ప్రకటించింది. గత డిసెంబర్ 31 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు ఇస్తూ గతంలో ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అయితే గడువు ముగియడంతో మరోసారి ఫీజు చెల్లించే గడువు తేదీని పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఇంటర్ బోర్డు. జనవరి 16 వరకు రూ.2500 అపరాధ రుసుమును చెల్లించి పరీక్ష రాయాల్సిందిగా ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని బోర్డు అధికారులు తెలిపారు. కాగా.. మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు మొదలుకానున్నాయి. షెడ్యూల్ ప్రకారం మార్చి 5న నుంచి మార్చి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగనున్నాయి. అంటే మార్చి 5న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రారంభంకానుండగా.. మార్చి 6న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష మొదలుకానుంది.

ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇదే..

ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు..
మార్చి 5న - ( పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్)
మార్చి 7న - (పార్ట్-1 ఇంగ్లీష్ పేపర్)
మార్చి 11న - మాథ్స్ పేపర్ 1A, బోటని పపెర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1
మార్చి 13న (మ్యాథ్స్ పేపర్ 1B , జూలాజి పేపర్ -1, హిస్టరీ పేపర్-1)
మార్చి 17న - ఫిజిక్స్ , ఎకనామిక్స్
మార్చి 19న - కెమిస్ట్రీ , కామర్స్
వైరస్ భయాలు.. ఆరంభ లాభాలు ఆవిరి..

ఇంటర్ సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు..
మార్చి 6 న - (పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్)
మార్చి 10న - ( పార్ట్-1 ఇంగ్లీష్)
మార్చి 12న - మాథ్స్ పేపర్ 2A, బోటని , పొలిటికల్ సైన్స్
మార్చి 15న- మ్యాథ్స్ పేపర్ 2B , జూలాజి, హిస్టరీ
మార్చి 18న - ఫిజిక్స్ , ఎకనామిక్స్
మార్చి 20న - కెమిస్ట్రీ , కామర్స్




## రిద్ధిమా పండిట్ ప్రేమలో పడ్డా గిల్

ప్రముఖ మోడల్, హిందీ నటి రిద్ధిమా పండిట్‌తో గిల్ ప్రేమలో పడ్డాడని వినిపిస్తోంది. వీళ్లిద్దరూ చాన్నాళ్లుగా రిలేషన్‌లో ఉన్నారని బాలీవుడ్ వర్గాలు కోడై కూస్తున్నాయి. త్వరలో ఈ జంట పెళ్లిపీటలు ఎక్కడం ఖాయమని సోషల్ మీడియాలో గాసిప్స్ వస్తున్నాయి. దీంతో గిల్-రిద్ధిమా మ్యారేజ్ ఖాయమని అంతా అనుకుంటున్నారు. ఈ తరుణంలో గిల్‌తో లవ్ అంటూ వస్తున్న పుకార్లపై రిద్ధిమా క్లారిటీ ఇచ్చింది. దీని గురించి ఏం చెప్పాలో తనకు అర్థం కావడం లేదని తెలిపింది. గిల్‌తో తన పెయిర్ బాగుంటుందని అనుకుంటున్నారని.. కానీ అతడితో తనకు అసలు పరిచయమే లేదని స్పష్టం చేసింది. గిల్‌ను ఇప్పటివరకు ఒక్కసారి కూడా కలవలేదని పేర్కొంది. ప్రముఖ మోడల్, హిందీ నటి రిద్ధిమా పండిట్‌తో గిల్ ప్రేమలో పడ్డాడని వినిపిస్తోంది. వీళ్లిద్దరూ చాన్నాళ్లుగా రిలేషన్‌లో ఉన్నారని బాలీవుడ్ వర్గాలు కోడై కూస్తున్నాయి. త్వరలో ఈ జంట పెళ్లిపీటలు ఎక్కడం ఖాయమని సోషల్ మీడియాలో గాసిప్స్ వస్తున్నాయి. దీంతో గిల్-రిద్ధిమా మ్యారేజ్ ఖాయమని అంతా అనుకుంటున్నారు. ఈ తరుణంలో గిల్‌తో లవ్ అంటూ వస్తున్న పుకార్లపై రిద్ధిమా క్లారిటీ ఇచ్చింది. దీని గురించి ఏం చెప్పాలో తనకు అర్థం కావడం లేదని తెలిపింది. గిల్‌తో తన పెయిర్ బాగుంటుందని అనుకుంటున్నారని.. కానీ అతడితో తనకు అసలు పరిచయమే లేదని స్పష్టం చేసింది.

## బుమ్రాకు విశ్రాంతి



తాజాగా ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో కంగారూలను ముప్పతిప్పలు పెట్టిన టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గాయం భారత జట్టు అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. సిరీస్ ఓటమి కంటే అతడు పూర్తి స్థాయిలో ఎప్పటి వరకు కోలుకుని తిరిగి జట్టుతో కలుస్తాడు..? అన్న దానిపైనే ప్రధానంగా చర్చ సాగుతోంది. వచ్చే నెలలో కీలకమైన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఉన్న నేపథ్యంలో బుమ్రా ఫిట్‌నెస్‌పై ఆందోళన నెలకొంది. ఈనెల 22 నుంచి ఇంగ్లండ్‌తో మొదలయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో పాటు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కూ బుమ్రా అందుబాటులో ఉండటం అనుమానమే. వెన్నునొప్పి తిరగబెట్టడం(?)తో సిడ్నీ టెస్టు నుంచి అర్ధాంతరంగా తప్పుకున్న అతడి గాయం తీవ్రతపై పూర్తిస్థాయి స్పష్టత లేదు. ఒకవేళ అతడి గాయం గ్రేడ్- 1 లెవల్‌లో ఉంటే బుమ్రా పూర్తిస్థాయిలో కోలుకోవడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పట్టొచ్చు. అదే గ్రేడ్ — 2 స్థాయిలో ఉంటే ఆరు వారాలు, గ్రేడ్- 3 అయితే కనీసం మూడు నెలలు అవసరం ఉంటుంది.



## విశాఖలో డ్రోన్లపై నిషేధం

నేటి నుంచి 2 రోజుల పాటు విశాఖలో డ్రోన్లపై నిషేధం విధించారు. రేపు పీఎం మోదీ పర్యటన ఉండటంతో ఆయన పర్యటించే రూట్లలో 5 కి.మీ పరిధిలో ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో ప్రైవేట్ డ్రోన్ల వినియోగదారులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం విశాఖలో పర్యటించనున్న మోదీ రూ.2లక్షల కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. తొలుత ప్రధాని నగరంలో రోడ్ షో నిర్వహించి సభాస్థలి వద్దకు చేరుకుంటారు.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్ ముందస్తు బెయిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



ఏపీలో వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు సుప్రీంకోర్టులో నిరాశే ఎదురయ్యింది. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. వెలగపూడిలో మరియమ్మ హత్య కేసులో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ నిందితుడిగా ఉన్నారు. హత్య కేసులో తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. 2020లో వెలగపూడిలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మరియమ్మ అనే మహిళ మరణించింది. పోలీసులు ఈ ఘటనపై హత్య కేసు నమోదు చేశారు. వైసీపీ అధికారంలో ఉండటంతో కేసు విచారణ ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు విచారణ ప్రారంభమైంది. ఈ హత్య కేసులో సురేష్‌ను పోలీసులు అరెస్టు చేయగా బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించాడు. కేసు తీవ్రత దృష్ట్యా సురేష్‌కు ఏపీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ నందిగం సురేష్ సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకున్నారు. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలో మంగళవారం పిటిషన్ విచారణకు రాగా ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేయకపోవడంతో తాము కూడా జోక్యం చేసుకోలేమని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ కేసులో చార్జిషీటు కూడా దాఖలైందున బెయిల్ కోసం మరోసారి ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది.